క్లుప్తంగా

కమాన్ ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా, నల్లగొండ చౌరస్తా వద్ద భారీ వాహనాలు రాకుండా కమాన్ ఏర్పాటు చేయాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆయన వార్డు పర్యటన నిర్వహించారు. ఆయన వెంట సీపీఎం పట్టణ నాయకులు గంధమల మాతయ్య బందే ఎల్లయ్య, వోల్గాస్ అంజయ్య, చింతల శివ, కొత్త లక్ష్మయ్య, పీర్ల రాహుల్, కొత్త ఎల్లయ్య, కుచ్చుల అండాలు, కొత్త అనిత, కొత్త జయమ్మ, కొడతాల శవాన్ పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

భువనగిరిటౌన్: కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించే అంశాన్ని పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాలని కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జెరిపోతుల పరశురామ్ కోరారు. శుక్రవారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వారిలో జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, గౌరవాధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బర్రె సుదర్శన్, తెలంగాణ దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్త వేయొద్దు



వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్

భువనగిరి టౌన్: మున్సిపాలిటీ ప్రజలు ప్రతి రోజు ఇంటి నుంచి వెలువడే చెత్తను రోడ్డుపై వేయకుండా చెత్త సేకరణ ఆటోలకు అందించాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మన వార్డుకు మన చైర్మన్‌లో భాగంగా పలు వార్డులో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్ రేణుక, శానిటరి ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు ఉన్నారు.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌కు సన్మానం



నర్సింహకు స్వీట్ తినిపిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్

చౌటుప్పల్: రామన్నపేట, చౌటుప్పల్ కోర్టులకు ఇటీవల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకమైన మకల నర్సింహ శుక్రవారం బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బార్ ప్రతినిధులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, జిల్లా రమేష్, పడమటి మహిపాల్ రెడ్డి, స్వాతి, జక్కర్తి శేఖర్, శ్రీశైలం, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, వాకిటి నర్సింహారెడ్డి, బాల్యం వెంకటాచలపతి, పరమేష్, నాగరాజు, శ్రీశైలం, బడుగు శ్రీకాంత్, ఖయ్యూంపాష, రవీందర్ పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలి

రామన్నపేట: ఆధార్ కేంద్రం అందుబాటులోకి తేవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. రామన్నపేటలో ఆధార్ కేంద్రం మూసి వేయడంపై సీపీఎం నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు, బోయిని ఆనంద్, గాదె నరేందర్, కందుల హన్మంత్, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, గొరిగె సోములు, ఎర్ర రవీందర్, అంబేద్కర్ తదితరులున్నారు.

పాఠశాలల్లో సదుపాయాలు కరువు

మోత్కూరు: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా సమితి నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు సతమతమవుతున్నారన్నారు. బాత్‌రూమ్‌లు శుభ్రంగా లేవని, లైబ్రరీ సౌకర్యం అందుబాటులో ఉండటం లేదన్నారు. కార్యక్రమంలో చందు, వినయ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణానికి చెందిన గర్భిణి ప్రసవం కోసం భువనగిరి ఏరియా ఆస్పత్రికి వచ్చింది. పరీక్షించిన వైద్యులు రక్తహీనత ఉందని హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. 108 వాహనంలో తరలిస్తుండగా కొద్దిదూరం ప్రయాణించగానే పగిడిపల్లి సమీపంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 అంబులెన్స్‌లో మహిళకు ప్రసవం చేశారు. ఆడశిశువుకు జన్మనివ్వగా తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన అంబులెన్స్ సిబ్బందిని కుటుంబ సభ్యులు, వైద్యులు అభినందించారు.

బీటీ రోడ్లు ధ్వంసం



మాటూరు-వర్టూర్ మధ్య ధ్వంసమైన బీటీ రోడ్డు



దిలావర్‌పూర్-మోటకొండూర్ రోడ్డుపై గుంతలు

- మరమ్మతులకు నోచుకోని లింక్‌రోడ్లు
- తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న వాహనదారులు

మోటకొండూర్: గ్రామాల నుంచి మండల కేంద్రానికి గల లింక్ రోడ్ల అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రతిపాదనలు పంపడం, వినతులు ఇవ్వడం తప్పితే ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నా రోడ్లకు మోక్షం కలగడం లేదు. మోటకొండూర్ నూతన మండలంగా ఏర్పాటై ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా సరైన రోడ్లు, రవాణా సౌకర్యాన్ని కల్పించ లేదు. దీంతో మండల కేంద్రానికి వెళ్లి రావటానికి ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

రోడ్ల దుస్థితి ఇలా..

మండలంలోని వర్టూర్ నుంచి మాటూర్ వరకు వెళ్లే బీటీ రోడ్డు, దిలావర్‌పూర్ నుంచి మోటకొండూర్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ముత్తిరెడ్డిగూడెం కాటేపల్లి మధ్య ఉన్న మోత్కూర్ ప్రధాన రహదారి బ్రిడ్జి పనులు నిలిచి పోయాయి. మోటకొండూర్ నుంచి రాయికుంటపల్లి మీదుగా ఇక్కుర్తికి, రాయికుంటపల్లి నుంచి మాటూర్‌కు, మోటకొండూర్ నుంచి మేడికుంటపల్లి గ్రామానికి, చాడ నుంచి సికింద్రనగర్ వరకు, చామాపూర్ నుంచి తేర్యాల, అమ్మనబోలు నుంచి అబిత్‌నగర్, నిమ్మబాయికి, చాకంపల్లి నుంచి వర్టూర్, మోటకొండూర్ నుంచి బెజ్జెంకిబావి మీదుగా చాడ రోడ్డు, పిట్టలగూడెం వరకు రోడ్లు వేయాల్సి ఉంది.

అనేకమార్లు వినతిపత్రాలు అందించాం



చాడ మేజర్ గ్రామపంచాయతీ. చాడ గ్రామం, మోటకొండూర్ శివార్లు కలిసి పంచుకుంటాయి. మేము వెళ్లటానికి మాత్రం 13 కిలోమీటర్లు ముత్తిరెడ్డిగూడెం లేదా చందేపల్లి మీదుగా వెళ్లాల్సి వస్తుంది. నేరుగా ఉన్న లింక్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అనేక సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు అందించాం

– మల్ల సిద్దులు, చాడ గ్రామం

మాటూర్ రోడ్డు నరకప్రాయం



ఇక్కుర్తి, మాటూర్, అమ్మనబోలు గ్రామాల నుంచి మోటకొండూర్ మండల కేంద్రానికి రావడానికి ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. అనేక సంవత్సరాలుగా మరమ్మతులు లేకపోవడంతో గుంతలమయంగా మారింది. దీంతో అటుగా మండల కేంద్రానికి రావటానికి వాహనదారులకు ప్రయాణం నరకప్రాయంగా ఉంది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

– జిన్నె కృష్టయ్య, మాటూర్

పోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌తో నేడు ఫోన్ ఇన్





వీరారెడ్డి, మున్సిపల్, కమిషనర్

భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందా.. ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు చెత్తా చెదారంతో నిండుకుపోయాయా, డ్రెయినేజీలు, రోడ్లు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా.. అయితే మీ సమస్యలపై నేరుగా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయండి. మున్సిపల్ కమిషనర్‌తో శనివారం 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది.

తేది. 20.07.2024 శనివారం
సమయం : ఉదయం 11.30 నుంచి 12.30 గంటల వరకు

దయల్ చేయాల్సిన ఫోన్ నంబర్ :
96763 16063

చేనేత రుణాలు మాఫీ చేయాలి

సంస్థాన్‌నారాయణపురం: బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని చేనేత కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సంస్థాన్‌నారాయణపురంలో చేనేత కార్మికులు సమావేశయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. లక్ష్మీనారాయణ, అశోక్, కృష్ణ, సత్యనారాయణ, రాములు, శ్రీను, దాసు, సత్యనారాయణ, యాదగిరి, వెంకటేశం పాల్గొన్నారు.



తీర్మాన కాపీ చూపుతున్న చేనేత కార్మికులు

ఇంట్లోనే బంగారు ఆభరణాలు

- చోరీకి గురయ్యాయని భావించి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

వలిగొండ: ఇంట్లోనే బంగారు ఆభరణాలు, నగదు ఉండగా చోరీకి గురైనట్లు భావించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వలిగొండ మండలం దాసిరెడ్డిగూడేనికి చెందిన నారి లింగస్వామి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడు భార్య, ఇద్దరు పిల్లలు, తల్లితో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. శుక్రవారం లింగస్వామి, అతడి తల్లి మల్లమ్మ తమ వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. లింగస్వామి భార్య నవనీత కూలీ పనికి వెళ్లింది. మధ్యాహ్నం లింగస్వామి భోజనం చేయడానికి ఇంటికి వచ్చేసరికి ఇంట్లోని బీరువాలు తెరిచి ఉండటం గమనించాడు. అందులోని బట్టలు చిందర వందరగా పడి ఉండడంతో వెంటనే తల్లి, భార్యకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వారు ఇంటికి చేరుకొని బీరువాలో ఉన్న రూ.2లక్షల నగదు, 14 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు కనిపించడం లేదని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ మహేందర్‌లాల్, సీఐ శ్రీనివాస్‌కు ఘటనా స్థలానికి చేరుకుని ఫింగర్ ప్రింట్ టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించగా.. బంగారు ఆభరణాలు ఇంట్లోనే లభించాయి. లింగస్వామి తల్లి మల్లమ్మ బంగారు ఆభరణాలు వేరే చోట పెట్టి మరిచిపోయినట్లు పోలీసులు తెలిపారు.

దత్తప్పగూడెంలో సమస్యలు పరిష్కరించాలి

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాటలో భాగంగా శుక్రవారం గ్రామంలోని పలు వార్డులు, వీధులను పరిశీలించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధులన్నీ బురదమయంగా మారాయని, దోమల బెడద పెరిగిందన్నారు. కార్యక్రమంలో మామిడి కృష్ణ, దడిపల్లి ప్రభాకర్, గొలుసుల కృష్ణ, విజయ్, అబ్బయ్య, మల్లయ్య, స్వప్న, గంగయ్య, చంద్రయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దత్తప్పగూడెంలో బురదమయమైన రోడ్డును చూపుతున్న నాయకులు

నూతన బ్రిడ్జి నిర్మించాలి

వలిగొండ: మండలంలోని వర్కట్‌పల్లి – పొద్దటూర్ మధ్యలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ఉన్న బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శుక్రవారం సీపీఎం పోరుబాటలో భాగంగా ఆయన బ్రిడ్జిని సందర్శించారు. కార్యక్రమంలో మెట్టు రవీందర్ రెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, చేగురి నరసింహ, రొండి మల్లేశం, గోగు కిష్టయ్య, చేగురి రాములు, రైతులు మీసాల మల్లయ్య, ఏర్పుల అశోక్, మీసాల రవీందర్, రొండి ఐలయ్య, బంగారు నర్సింహ, పల్లెర్ల శ్రీకాంత్, మీసాల శివాజీ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట

చౌటుప్పల్: మండల పరిధిలోని నేలపట్ల గ్రామంతోపాటు పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహ, గడ్డం వెంకటేశం, రాగీరు కిష్టయ్య, తడక మోహన్ పాల్గొన్నారు.

ఆరుట్ల దంపతుల పోరాటం స్ఫూర్తిదాయకం

రాజాపేట : తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతులు కమలాదేవి, రామచంద్రారెడ్డి నిర్వహించిన పోరాటం స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ద్వారా కంప్యూటర్ ఎంబ్రాయిడరీలో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం రాజాపేటలో ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు ఆరుట్ల సుశీల దేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సభ్యులు విహారి కృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, కవిచ డాక్టర్ రంగయ్య, నాయకులు ఊట్కూరి అశోక్‌గౌడ్ తిరుమలేష్, కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్, చిగుళ్ల లింగం, ఆరుట్ల ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మమత పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

ప్రజా ప్రభుత్వంతో నిజమైన రైతురాజ్యం



భూదాన్‌పోచంపల్లి: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చౌటుప్పల్‌లో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

భువనగిరిటౌన్: రైతు రుణమాఫీ సందర్భంగా భువనగిరి పట్టణంలో శుక్రవారం భువనగిరి కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్‌కుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవి కుమార్, మాజీ చైర్మన్ బర్రె జాంగిర్, భువనగిరి సేవాదళ్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఎండీ వజిత్, భువనగిరి పట్టణ ఇన్‌చార్జ్ సోమ రవీందర్ రెడ్డి, భువనగిరి పట్టణ అధ్యక్షుడు డాకూరిప్రకాష్, మండల కార్యదర్శి గోమారి ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

భూదాన్‌పోచంపల్లి: రైతులకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు పాంకుంట్ల దయాకర్, తోట బాబు, బాలకృష్ణ, బాబు, వెంకటేశ్, జంగయ్య, నజీర్, రాజేశ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: ప్రజా ప్రభుత్వంతో రాష్ట్రంలో నిజమైన రైతురాజ్యం వచ్చిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. రైతు రుణమాఫీని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బోయ దేవేందర్, ఉప్పు భద్రయ్య, చెన్నగోని అంజయ్యగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు, గుండు మల్లయ్య, కేతరాజు అచ్చయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆత్మకూర్ మండలంలోని పల్లెపహాడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి, మండల నాయకులు బత్తిని ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ సుబ్బారు వెంకటేశ్వర్లు, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడంతో శుక్రవారం మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం, పనకబండ, అనాజిపురం, కొండగడప గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, మాజీ సర్పంచ్ సూదగాని పాండు, నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయడంతో మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, జిల్లా నాయకుడు సిరబోయిన మల్లేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: రైతు రుణమాఫీ చేసినందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చిత్రపటాలకు భువనగిరి మండలంలోని రాయగిరిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లెర్ల యాదగిరి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, రాజు, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల లక్ష్మమ్మకు నివాళి

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి తల్లి ముత్యాల లక్ష్మమ్మ సంతాప సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. వారిలో మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైఎస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, నాయకులు రావుల శేఖర్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, మేకల దేవేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గం స్వప్న నరేశ్, మాజీ ఎంపీటీసీ చిల్లర జంగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బీబీనగర్: పట్టణంలోని దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ రమేష్ తెలిపారు. శుక్రవారం బీబీనగర్ పట్టణంలోని జ్యూయలరీ, కిరాణ, ఇతర షాపుల నిర్వాహకులతో పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

అప్రమత్తంగా ఉండాలి

భూదాన్‌పోచంపల్లి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో పట్టణ కేంద్రంలోని వ్యాపారస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. దుకాణాల ఎదుట సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో అల్పాహార పథకం కొనసాగించాలి



పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామంలో జెడ్పీ హైస్కూల్‌లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన అల్పాహార పథకాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైస్కూల్ ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కూకుట్ల శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, కొంద్ర సాయి కుమార్, మచ్చ శ్రీనివాస్, బాల్ సింగ్ నాయక్, ప్యారారం రాములు, చట్ట మల్లేష్, పరుశురాములు పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడిగా సోమిరెడ్డి



రాజాపేట: రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడిగా మేక సోమిరెడ్డి నియామకమయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కొంపెల్లిలో నిర్వహించిన రెడ్డి జాగృతి రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఉప్పల్ రెడ్డి నియామక పత్రం అందజేశారు.

శాకాంబరీదేవిగా పార్వతీదేవి



రామన్నపేట: మండలంలోని వెల్లంకి శ్రీశంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో పార్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆషాడమాసం మూలానక్షత్రం సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం జరిపించి, శాకాంబరీదేవిగా అలంకరించారు.

బావి పూడికతీత

భువనగిరి రూరల్: మండలంలోని వడపర్తి గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బావి పూడికతీత పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎర్ర మహేష్, ముదుగుల ఆనంద్, జూపల్లి సురేష్, చింటు, ఆంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బిల్డర్ సతీష్ కుమార్ శుక్రవారం నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

→ నేడు డీవీ, టీఎన్‌ల సంస్మరణ సభ

మోత్కూరు: భారత కమ్యూనిస్టు విప్లవ పంథా నిర్మాతలు, విప్లవ రథసారథులు దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డిల సంస్మరణ సభను శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో యూసీసీఆర్ఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి మల్లయ్య శుక్రవారం తెలిపారు. వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

→ అవగాహన కల్పించాలి

భువనగిరిటౌన్: పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు ఇంట్లో అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని బిచ్‌మోహల్లా పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 లో భాగంగా పరిసరాల శుభ్రతతో రోగాలు మాయం అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

→ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల బహూకరణ

రామన్నపేట: మండలంలోని సిరిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు డీవైఎఫ్ఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరు సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.పురుషోత్తంరెడ్డి దాతలకు అభినందనలు తెలిపారు.

→ సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్: కేంద్రియ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ శుక్రవారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఉన్నారు.

→ నేడు బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్: మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ శివారులో ఉన్న శ్రీఆందోల్ మైసమ్మ దేవాలయంలో శనివారం నుంచి 19వ వార్షిక బోనాలోత్సవాలు (బ్రహ్మోత్సవాలు) ప్రారంభం కానున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు శుక్రవారం తెలిపారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.

→ 27, 28న సీఐటీయూ శిక్షణ తరగతులు

వలిగొండ: రామన్నపేటలో జూలై 27, 28 తేదీల్లో నిర్వహించే సీఐటీయూ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ తుర్క పెల్లి సురేందర్ కోరారు. శుక్రవారం ఆయన వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన్ని జంగయ్య, గాడిపెల్లి నరసింహ, రాములు వెంకటేశం పాల్గొన్నారు.

→ బోనాలకు తరలిరావాలి

ఆలేరురూరల్: హైదరాబాద్‌లోని గోల్కొండలో ఈనెల 23న నిర్వహించే రేణుక ఎల్లమ్మ తల్లి కల్లు ఘట్టం సాకకు గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గనగాని శంకర్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బైరి మహేందర్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విక్రమ్ పాల్గొన్నారు.

→ రాజమాత ఫౌండేషన్‌కు అవార్డు

మోత్కూరు: మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోని రాజమాత ఫౌండేషన్‌కు ఇన్‌స్పైరింగ్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డు లభించినట్లు సంస్థ ఫౌండర్ ఉదయ్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నేషనల్ హ్యూమన్ కౌన్సిల్ ఈ అవార్డు అందించినట్లు పేర్కొన్నారు.

→ సైబర్ నేరాలపై అవగాహన

రాజాపేట: రుణమాఫీ నేపథ్యంలో సైబర్ నేరస్తులు రైతులను మోసం చేసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఉపేందర్ యాదవ్ సూచించారు. శుక్రవారం రాజాపేటలో రైతులకు, వ్యాపారస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

→ నేడు చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

భువనగిరిటౌన్: వచ్చే నెల 5, 6వ తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీ కరపత్రాలను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆవిష్కరించారు. శుక్రవారం భువనగిరిలోని కళాశాలలు, హాస్టల్స్ ఆయన సందర్శించారు. అనంతరం ఉమెన్స్ కాలేజీ వద్ద విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు, చిన్నం సాగర్, పబ్బాల ఎలీషా, మనీషా రెడ్డి పాల్గొన్నారు.

→ బీజేపీ అనుబంధ కమిటీ అధ్యక్షుల నియామకం

రామన్నపేట: బీజేపీ అనుబంధ కమిటీల మండల అధ్యక్షులను పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య నియమించారు. శుక్రవారం నియామక ప్రతాలు అందజేసి సన్మానించారు. బీజేవైఎం మండల అధ్యక్షుడిగా కంబాలపల్లి సైదులు(దుబ్బాక), ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా రాపోలు రమేష్(నిధానపల్లి), ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా సుధాకర్ (ఎన్నారం)ను నియమించారు.

→ పేరెంట్స్ మీటింగ్‌కు హాజరుకావాలి

రాజాపేట: పాఠశాలల్లో నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరుకావాలని కమ్యూనిటీ మొబిలైజేషన్ (సీఎంఓ) అధికారి పెసరు లింగారెడ్డి తెలిపారు. శుక్రవారం రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు.

→ మోడల్‌స్కూల్‌లో వసతుల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌స్కూల్‌ను శుక్రవారం ప్రగతిశీల యువజన సంఘం నాయకులు సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, తరగతి గదులు, వంట గది, టాయ్‌లెట్లను పరిశీలించారు. సంఘం కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో సూరిబాబు, నర్సింహ, మహేశ్, శ్రీకాంత్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

→ ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలు

మోత్కూరు: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని బీజేపీ మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య ఆరోపించారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఫీజులపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల జీవితాలపై లేకపోవడం విచారకరమన్నారు.

→ బీసీ హాస్టల్ సందర్శన

గుండాల: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ సందర్శించారు. వసతి గృహానికి అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మించాలన్నారు. ఆయన వెంట మల్లెపాక జాని, చిప్పలపల్లి చరణ్, తరాల సాయి తదితరులున్నారు.

→ భూదాన్‌పోచంపల్లిలో ఫ్రైడే – డ్రైడే

భూదాన్‌పోచంపల్లి: ఫ్రైడే డ్రైడే సందర్భంగా శుక్రవారం భూదాన్‌పోచంపల్లిలోని పలు కాలనీల్లో ఇంటి ఆరుబయట తొట్లలో, డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం డ్రెయినేజీల్లో ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

→ ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

బీబీనగర్: మండలంలోని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై బీబీనగర్ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో చేసిన ఆడిట్ నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధి హామీ పథకం అధికారులు పాల్గొన్నారు.